PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 118 | 12 బుధవారం, జులై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

**విలేకరులు కావలెను.**

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256




# 132 మంది మృతి

**శిథిలాల కింద పెద్ద సంఖ్యలో ప్రజలు**

**సహాయక చర్యలు ముమ్మరం చేసిన ప్రభుత్వం**

న్యూఢిల్లీ,ఆగస్ట్11(ప్రజా సీమ)

కొలంబియాలో భారీ భూకంపం పెను విషాదాన్ని మిగిల్చింది. సోమవారం పశ్చిమ కొలంబియాలో 7.4 తీవ్రతతో ఏర్పడిన భూకంపం ధాటికి మరణించిన వారి సంఖ్య 132కు చేరింది. మరో 570 మంది గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. భూకంప కేంద్రం చోకో ప్రాంతంలోని శాన్ జోసె డెల్ పాల్మార్ సమీపంలో ఉన్నట్టు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భూకంపం సుమారు 107 కిలోమీటర్ల లోతులో సంభవించింది. ...మిగతా 2 లో...

## యూపిఐ పేమెంట్స్‌పై

# ఛార్జీలు ఉండవు

- కమ్యూనిస్టులు అబద్దాల ప్రచారం తగదన్న నిర్మల

న్యూఢిల్లీ,ఆగస్ట్11(ప్రజా సీమ):



రూపే, గూగుల్‌పే, ఫోన్‌పే వంటి యూన్గిడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)ల ద్వారా జరిపే లావాదేవీలకు ఛార్జీలు వసూలు చేస్తారన్న అనుమానాలపై ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు. ముఖ్యంగా కమ్యూనిస్టులు ఇలాంటివి ప్రచారం చేయడంలో ముందుంటారని ఎద్దేవా చేశారు. వీటిని ఉపయోగించే వినియోగదారుల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరని పేర్కొన్నారు. కొన్ని రకాల లావాదేవీలకు మాత్రర భవిష్యత్తులో మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) వసూలు చేసే అవకాశం ఉందని తెలిపారు. దీనిని ఇంకా ఖరారు చేయలేదని, తరువాత నోటిఫికేషన్ ఇస్తా మని చెప్పారు. ఛార్జీలు వసూలు చేసేం దుకు వీలు కలిగేంచేలా చట్టాన్ని సవరి ంచామే తప్ప, వినియోగదారుల నుంచి ఇప్పటికిప్పుడు వసూలు చేయడానికి కాదని చెప్పారు. ...మిగతా 2 లో...

## ఆక్వారంగం చంద్రబాబు

# మానసపుత్రిక...

- వైసిపి హయాంలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు
- పాలకొల్లు సభలో మంత్రి అచ్చన్నాయుడు

భీమవరం,ఆగస్ట్11(ప్రజా సీమ)

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి 'అక్వా రంగం' మానస పుత్రిక అని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం పాలకొల్లులో అక్వా సభలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారంటూ ఆ పార్టీ నేతలపై మండిపడ్డారు. రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించి, మన రాష్ట్రం పేరు చెబితే అందరూ అసహ్యించుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.


# ఇరాన్ నుంచి పొంచివున్న ముప్పు

- సైనిక విమానంలో ట్రంప్ రహస్య ప్రయాణం
- 'వాషింగ్టన్ పోస్ట్ ' ఒక సంచలన కథనం

వాషింగ్టన్,ఆగస్ట్11(ప్రజా సీమ):



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెలలో టర్కీ పర్యటన ముగించుకుని తిరిగి వెళ్తున్నప్పుడు బ్రిటన్ కు అత్యంత రహస్యంగా ప్రయాణించినట్లు 'వాషింగ్టన్ పోస్ట్ ' ఒక సంచలన కథనాన్ని ప్రచురిం చింది. ఇరాన్ నుంచి ముప్పు పొంచి ఉందన్న హెచ్చరికల భయంతో ఆయన అందరూ భావించినట్లు ఎయిర్‌ఫోర్స్ వన్‌లో కాకుండా మరో సైనిక విమానంలో రహస్యంగా న్ విమానం ఎక్కారు. అయితే ఆ తర్వాత ఆయనను ఒక ఎయిర్‌పోర్ట్ క్యాటరింగ్ ట్రక్కు ద్వారా రహస్యంగా మరోచోట ఉన్న చిన్న సైనిక విమానం (ఎయిర్‌ఫోర్స్ సి-32ఏ) వద్దకు తరలించారు. ...మిగతా 2 లో...



## ప్రజల భాగస్వామ్యంతో

# పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్

- అధికారులు, ఉద్యోగులు కూడా భాగస్వామ్యం కావాలి
- వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలి
- వివిధ శాఖల అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు

అమరావతి,ఆగస్ట్11(ప్రజా సీమ)

ప్రజల భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్ సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.





## సూపర్ ఎల్‌నినో ప్రభావంపై క్షేత్రస్థాయి పరిశీలన

### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

అనంతపురం,ఆగస్ట్11(ప్రజా సీమ)

సూపర్ ఎల్‌నినో ప్రభావంపై వ్యవసాయ శాస్త్రవేత్తల బృందాలతో క్షేత్రస్థాయి పరిశీలన చేయిస్తున్నట్లు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి పాలడుగు సత్యనారాయణతో పాటు శాస్త్రవేత్తల బృందం అనంతపురంలో మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిశారు. దేశవ్యాప్తంగా సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో ఏ మేరకు ఇబ్బందులు కలిగిస్తుందో పరిశీలనకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అనేక జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని మంత్రి తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తల బృందాలు రైతు సేవా కేంద్రాల పరిధిలో క్షేత్రస్థాయి పర్యటనలు చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నాయని కేశవ్ చెప్పారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ నుంచి క్షేత్రస్థాయి నివేదిక అందగానే యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.


## ఎల్‌నినో ప్రభావంతో

# వర్షాభావ పరిస్థితులు

**15శాతం వృద్ధిరేటు సాధించేలా సమగ్ర కార్యాచరణ**
**ప్రజలపై ధరల భారం పడకుండా చూడాలి**
**అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం**

అమరావతి,ఆగస్ట్11( (ప్రజా సీమ)

సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ రాష్ట్రం 15శాతం వృద్ధిరేటు సాధించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించి, ప్రజలపై ధరల భారం పడకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రణాళిక విభాగం సమర్పించిన 2026 జులై ఆర్థిక నివేదికను పరిశీలించిన ఆయన, ప్రతి ప్రభుత్వశాఖ అత్యున్నత లక్ష్యాలను చేరుకునేలా వనరుల సమర్థ నిర్వహణ చేపట్టాలని సూచించారు. ...మిగతా 2 లో...



# కొలంబియా భూకంపం

మొదటిపేజీ తరువాయి

దీని ప్రకంపనలు కొలంబియాలోని కాలీ, పెరీరా, మానిజాలెస్, బొగోటా తదితర ప్రాంతాలతోపాటు పొరుగు దేశాల్లోనూ నమోదయ్యాయి. భూకంప ధాటికి అనేక ప్రాంతాల్లో భవనాలు కుప్పకూలాయి. కాలీలోని ఓ ఆసుపత్రిలో పీడియాట్రిక్, నియోనేటల్ విభాగాలు దెబ్బతిన్నాయి. శిథిలాల కింద చిక్కుకున్న పలువురిని రక్షణ సిబ్బంది వెలికితీశారు. ఆసుపత్రుల్లోని కొంతమంది రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాలీలోనే 30 శాతం వరకు ఆసుపత్రి నిర్మాణం దెబ్బతిన్నట్టు స్థానిక అధికారులు తెలిపారు. పెరీరా, కాలీ నగరాల్లో భవనాల కూలిపోవడంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. మానిజాలెస్‌లోని చారిత్రక కేథడ్రల్ టవర్ ఒకటి కూలిపోయింది. పలు ఇళ్లు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు కూడా దెబ్బతిన్నాయి. భూకంప తీవ్రత దృష్ట్యా కొలంబియా ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించింది. సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు సైనిక బలగాలను రంగంలోకి దించింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని సజీవంగా బయటకు తీసుకురావడమే తమ తొలి ప్రాధాన్యమని అధ్యక్షుడు అబెలార్డో డి లా ఎస్ప్రియెల్లా తెలిపారు. సైన్యం ప్రత్యేక శిక్షణ పొందిన రెస్క్యూ సిబ్బంది, శిథిలాల్లో చిక్కుకున్న వారిని గుర్తించే పరికరాలు, శునక దళాలను రంగంలోకి దించింది. రిమోట్ ప్రాంతాల్లో రహదారులు, సమాచార వ్యవస్థలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. భూకంపం కారణంగా పశ్చిమ కొలంబియాలోని పలు విమానాశ్రయాల్లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. పెరీరా, మానిజాలెస్, ఆర్మేనియా, కార్టాగో, బ్యూనవెంచురా తదితర విమానాశ్రయాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల వైద్య, ప్రభుత్వ విమానాలకు మాత్రమే అనుమతి ఇస్తున్నారు. మరోవైపు కొలంబియాకు సాయం చేసేందుకు పలు దేశాలు ముందుకొచ్చాయి. ఈక్వెడార్ 47 మంది రెస్క్యూ సిబ్బంది, శిక్షణ పొందిన శునకాలు, ప్రత్యేక పరికరాలను పంపేందుకు సిద్ధమైంది. ఎల్ సాల్వడార్, మెక్సికోతోపాటు అమెరికా కూడా అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది.

# ఇరాన్ నుంచి పొంచివున్న ముప్పు

మొదటిపేజీ తరువాయి

ఆ విమానంలోనే ఆయన బ్రిటన్‌కు చేరుకున్నారని అమెరికా అధికారులను ఉటంకిస్తూ వాషింగ్టన్ పోస్ట్ తెలిపింది. ట్రంప్ ప్రయాణిస్తున్నట్లు అందరూ భావించిన ఎయిర్‌ఫోర్స్ వన్ విమానం కూడా కొన్ని నిమిషాల తేడాతో అక్కడికి చేరుకుంది. పాత జ్ఞాపకాల కోసం ఈ విమానంలో ప్రయాణిస్తున్నట్లు ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేసినప్పటికీ అసలు కారణం ఇరాన్ నుంచి పొంచి ఉన్న భద్రతా ముప్పేనని స్పష్టమవుతోంది. ఈ కథనంపై వైట్‌హౌస్ స్పందిస్తూ.. 'అధ్యక్షుడిపై అమెరికా శత్రువులు కన్నేశారు. వారి నుంచి రక్షణ కల్పించడానికి మా వద్ద ఉన్న అన్ని మార్గాలను ఉపయోగిస్తాం' అని కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవ్ చుంగ్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఈ రహస్య ప్రయాణంపై పెంటగన్ ఇంకా స్పందించలేదు.

# నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

మొదటిపేజీ తరువాయి

కొత్తగా ఎలాంటి భూములను తమ ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చలేదని, గత ప్రభుత్వం నుంచి కొనసాగుతున్న చట్టపరమైన సాంకేతిక చిక్కులను పరిష్కరించి బాధితులకు ఊరట కలిగిస్తామని స్పష్టం చేశారు. భూముల రెగ్యులరైజ్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు జారీ చేసిన జీవోలు, ఉత్తర్వులు, మెమోలు, భూసేకరణ ప్రొసీడింగ్స్, లే-అవుట్ల అనుమతులు తదితర వివరాలతో కూడిన అన్ని డాక్యుమెంట్లను ఈనెల 14వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. తద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్లకు చెక్ పెట్టవచ్చని రిజిస్ట్రేషన్ సమయంలో సబ్ రిజిస్ట్రార్‌లకు స్పష్టత వస్తుందని, ఏది బోగస్ డాక్యుమెంట్, ఏది నిజమైన డాక్యుమెంట్ అనేదానిపై సూపర్ చెక్ చేసుకోవడానికి వీలుకలుగుతుందన్నారు. మరింత పారదర్శకత కోసం పహానీలు కూడా సబ్ రిజిస్ట్రార్‌కు ఆక్సెస్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చిన దరఖాస్తుల్లో ఏది నిజమో కాదో అన్నది యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు, సూచనలకు అనుగుణంగా ప్రజా కోణంలో ఆలోచించి కలెక్టర్లు నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో కలెక్టర్లు మరింత క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలోహైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి కలెక్టర్లు, జిల్లా సబ్‌రిజిస్ట్రార్లత్రో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. 22ఎకు సంబంధించి ప్రజావాణితో పాటు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లకు, సబ్ రిజిస్ట్రార్లక్రు జిల్లాల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు. సమస్య వచ్చినపుడు పరిష్కరించేదానికన్నా సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. పిఓబి దరఖాస్తులకు సంబంధించి కేస్‌బై కేస్ ప్రతి రోజూ సమీక్షించాలి. 22ఎ పేరిట ఉద్దేశపూర్వకంగా పేదోడికి అర్హులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తే ఊరుకునేదిలేదు. సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలు ఉండకూడదని అదనపు అధికారాలు వద్దని ఈ విషయంపై గతంలోనే చాలా స్పష్టత ఇచ్చాను. ఆన్‌లైన్‌లో ఏది ఉంటే దానికి ఆమోదం తెలిపేవరకే వారి అధికారాలను పరిమితం చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను. ప్రభుత్వ ఆస్తులను కాపాడే విషయంలో ఏమాత్రం రాజీపడే ప్రసక్తేలేదు. ఏ చిన్న తప్పుచేసినా క్షమించేదిలేదు, కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే జిల్లా సబ్ రిజిస్ట్రార్‌లు కలెక్టర్ దృష్టికిగాని ఐజీ దృష్టికి గాని తీసుకురావాలి. పిఓబీ జాబితాలో ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్‌లను గుడ్డిగా తిరస్కరించకుండా మూడు రోజుల సమయం తీసుకొని ఎందుకు తిరస్కరించవలసి వస్తుందన్న వివరాలను తెలియజేయాలి. పిఓబీకి సంబంధించి వచ్చిన ప్రతి దరఖాస్తును ఇకనుండి తహశీల్దార్‌కు పంపకుండా నేరుగా కలెక్టర్‌కే పంపించాలి. కలెక్టర్ నుండి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ నుండి కలెక్టర్ మధ్యనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలి, గతంలో నాన్ అగ్రికల్చర్, అగ్రికల్చర్, పీఓబీ జాబితాలు వేర్వేరుగా ఉండేవి. వీటిని సమీకృతం చేయడం వలన సబ్ రిజిస్ట్రార్ పరిశీలనలో కొన్ని ఆస్తులు, నిషేధిత జాబితాలో ఉన్నట్లు కనిపిస్తున్నందున మొత్తం రిజిస్ట్రేషన్ ఆపుతున్నారని ఫిర్యాదుల వస్తున్నాయి. తాజాగా అప్‌లోడ్ చేస్తున్న సమాచారంతో సరిపోల్చుకొని నిర్ణయాలు తీసుకోవాలన్నారు. నాలుగు జిల్లాల పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ లతో సమావేశం నిర్వహించి ఉన్నత స్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వారికి తెలియజేసి తక్షణం అమలుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖ ఐ.జి. ని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ సెక్రెటరీ డి.ఎస్. లోకేశ్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంత్, ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్ లు పాల్గొన్నారు.

# యూపిఐ పేమెంట్స్‌పై ఛార్జీలు ఉండవు

మొదటిపేజీ తరువాయి

ఏ వస్తువుపై ఎండీఆర్ వసూలు చేయాలి, ఎంత ధరకు పరిమితం చేయాలన్న దాన్ని తరువాత నిర్ణయిస్తామని తెలిపారు. యూపీఐ విధానాన్ని 2016లో ప్రారంభించగా, అప్పటి నుంచి ఉచితంగా సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. అది కొనసాగుతుందని తెలిపారు. చిరు వ్యాపారులపై భారం పడబోదన్నారు. అమెరికా ఒత్తిడి మేరకే యూపీఐ చెల్లింపులపై రుసుములు వసూలు చేయాలని నిర్ణయించారని సీపీఎం సభ్యుడు జాన్ బ్రిట్టాస్ ఆరోపించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ 'కమ్యూనిస్టులే అంత... వాస్తవాలు చెప్పరు. ఆపై వక్రీకరణలు' అని వ్యాఖ్యానించారు. సమాధానం వినే ధైర్యం లేని పిరికిపందలని విమర్శించారు.

# ఎయిడ్స్ రహిత తెలంగాణ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు బుధవారం భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆగస్టు 12 నుంచి రెండు నెలల పాటు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. హెచ్ఐవీ, ఎయిడ్స్, సిఫిలిస్ నియంత్రణెళి లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం ఉదయం 7 గంటలకు హైదరాబాద్‌లో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు చెప్పారు. ఐమాక్స్ పక్కన ఉన్న హెచ్ఎండీఏ గ్రౌండ్స్ నుంచి నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగనుందని మంత్రి తెలిపారు. సుమారు 1500 మంది ర్యాలీలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. హెచ్ఐవీ బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించడంపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి తెలిపారు. హెచ్ఐవీ ఇతరులకు, ముఖ్యంగా పుట్టబోయే శిశువులకు సంక్రమించ కుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ నిర్మూలన ప్రచారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 'బి పాజిటివ్ టు స్టాప్ హెచ్ఐవీ పాజిటివ్' నినాదంతో అవగాహన కల్పించ నున్నట్లు తెలిపారు. తెలంగాణను హెచ్ఐవీ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. కాగా.. రేపు ఈ ర్యాలీని మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్.. జెండా ఊపి ప్రారంభించనున్నారు. కాలేజీ విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు ర్యాలీలో పాల్గొననున్నారు.

# పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

మొదటిపేజీ తరువాయి

(ప్రజా సీమ):

హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశంచేశారు. ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ పక్రియ ప్రారంభించాలని సూచించారు. పాతబస్తీ మెట్రో పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచించారు. గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు

# ప్రతి విద్యార్థికి ప్రపంచస్థాయి విద్య

మొదటిపేజీ తరువాయి

(ప్రజా సీమ)

తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేట్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రతి విద్యార్థికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో ఈ విద్యాలయాలు నిర్మితమవుతున్నా యని సీఎం వెల్లడించారు. 'భవనాలు నిర్మించడం సులభమే.. కానీ కలలకు పునాదులు వేయాలంటే ప్రభుత్వానికి సంకల్పం ఉండాలి. ఆ సంకల్పంతోనే తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వేగంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఆర్థిక, సామాజిక అసమానతలకు ముగింపు పలుకుతూ.. కులం, మతం, ప్రాంతం, కుటుంబ నేపథ్యం అనే గీతలను చెరిపేస్తూ.. ప్రతి చిన్నారికి ప్రపంచ స్థాయి విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో నిర్మితమవుతున్న ఈ విద్యాలయాలు.. పేద కుటుంబాల పిల్లలను రేపటి శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, పారిశ్రామికవేత్తలుగా, నవభారత నిర్మాతలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలుగా నిలవబోతున్నాయి. పేద పిల్లల కలలకు చిరునామాగా... తెలంగాణ మోడల్‌కు ప్రతీకగా... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తరతరాల భవిష్యత్తును మార్చబోతున్నాయి' అంటూ ఎక్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు.

# రేవంత్ షెల్ కంపెనీల బాగోతం...

మొదటిపేజీ తరువాయి

అనుముల కొండల్‌రెడ్డి టెసరాక్ కంపెనీ ఛైర్మన్ అని లింక్‌డిన్ ప్రొఫైల్‌లో పెట్టుకున్నారు. సీఎం మరో సోదరుడు జగదీశ్‌రెడ్డి కాంట్రాక్టులు చేసుకుంటున్నారు. సీఎం బామ్మర్ది సృజన్‌రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్టు ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ షెల్ కంపెనీల బాగోతాన్ని బయటపెడతామని హెచ్చరించారు. మంగళవారంతెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. అనుముల కొండల్‌రెడ్డి టెస్రాక్ట్ సంస్థకు ఛైర్మన్‌గా ఉన్నానని ఆయనే చెప్పారని అన్నారు. రేవంత్ బ్రదర్స్ సూటు బూట్లతో కంపెనీలు ఎలా పెట్టారని ప్రశ్నించారు. టెస్రాక్ట్ కంపెనీలో ఒక్క ఎంప్లాయీ కూడా లేరని.. లక్ష రూపాయలతో ఆ కంపెనీ పెట్టడం ఎలా సాధ్యమని నిలదీశారు. ఆ కంపెనీకి వేల కోట్ల భూములు ఎలా కేటాయించారని ప్రశ్నించారు. రూ.2వేల కోట్ల విలువ చేసే స్థలాన్ని రూ.7 వేల కోట్లకు కేటాయించారని ప్రస్తావించారు. ఆ కంపెనీకి కొండల్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి శ్రీధర్ బాబు ఎలా చెబుతారని నిలదీశారు. శ్రీధర్‌బాబుకి తన శాఖలో ఏం జరుగుతుందో తెలియదా.? లేక సీఎం వత్తిడికి తలొగ్గరా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కర్ణాటకలో అక్కడి ప్రభుత్వం సీఎం భార్యకు మూడెఎకరాలు కేటాయించడంపై కేసు నమోదైందని తెలిపారు. ముడా స్కాంలో సిద్ధరామయ్య రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. అనుముల కొండల రెడ్డి టెస్రాక్ట్ సంస్థ కి ఛైర్మన్‌గా ఆయనే పేర్కొన్నారు. కొండల్‌రెడ్డికి సంబంధం లేకుంటే యూఎస్ కౌన్సిల్ మీటింగ్‌కి ఎలా వెళ్లారని నిలదీశారు. ఈ భూ కేటాయింపులను వదలబోమని వార్నింగ్ ఇచ్చారు. తిరుపతిరెడ్డి ఏ హోదాలో అధికారిక సమావేశాలకు వెళ్తారని ప్రశ్నించారు. ప్రజలకు పట్టాలు ఏ హోదాలో ఇస్తారని నిలదీశారు. రాష్ట్ర గవర్నర్‌నీ కలిసి ఈ విషయంపై విచారణ జరపాలని కోరతామని అన్నారు. 74 లక్షల ఓట్లు తొలగిస్తారనేది ఆందోళనకరమైన విషయమని చెప్పుకొచ్చారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల తర్వాత పార్టీ నేతలు న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అర్హుల ఓట్లు కోల్పోకుండా చూస్తామని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసే జీఆర్ఎంబీ మీటింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తుందా లేదా స్పష్టం చేయాలన్నారు. జలసౌదాలో జరిగే జీఆర్ఎంబీ అజెండా మార్చుకుంటే జలసౌధను ముట్టడిస్తామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కి జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్ర చెప్పినా బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. వరుణ యాగం చేయడం తప్పు కాదు కానీ ప్రభుత్వం చేయాల్సిన పని చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఆర్థిక ఆరోపణలపై మంథని మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

**-విధుల నిర్వహణలో నిర్లక్ష్యంపై శాఖాపరమైన చర్యలు**

**-ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

(ప్రజా సీమ)

మంథని మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె.ఎన్. జయ ప్రకాశ్ పై వచ్చిన ఆర్థిక ఆరోపణల నేపథ్యంలో సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఆగస్టు 7న మంథని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు కె.ఎన్. జయ ప్రకాశ్‌పై పలు ఆర్థిక ఆరోపణలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో వచ్చిన ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించి ప్రాథమికంగా విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రాథమిక విచారణలో విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం, విధుల పట్ల అంకితభా నేపథ్యంలకలెక్టర్ తెలి పారు. విచారణ పూర్తయ్యే వ్వసెస్ రూల్స్, 1991లోని రూల్ 8(1) ప్రకారం కె.ఎన్. జయ ప్రకాశ్ ను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. సస్పెన్షన్ కాలంలో ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లరాదని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం సస్పెన్షన్ కాలంలో జీవనాధార భత్యంతో పాటు డి.ఎ ఇతర పరిహార



భత్యాలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది నిబంధనలకు అనుగుణంగా విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

ప్రజాసీమ

# సంపాదకీయం

## ఎవరి కోసం వీరి ఆందోళనలు ?

పార్లమెంట్ సమావేశాలు ఆందోళనలో కొనసాగడం లేదు. విపక్షాలు వెల్‌లోకి దూసుకుని రావడం..ప్లకార్డులు ప్రదర్శించడం..వాయిదా పడడం షరామామూలుగా మారింది. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు తమ ఆందోళనలతో ప్రజలను అవమానపరుస్తున్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించకుండా తాము పట్టిన ౡలీ తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వారిని నిలువరించేరూ జార్ఖండ్ గురించి మాట్లాడం లేదు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్‌ను నిరసిస్తూ రాంచీలో అసెంబ్లీని ముట్టడించేందుకు వారు సోమవారం వేలాదిగా తరలివచ్చవానొక్కేందుకు ప్రయత్నిస్తున్న రాష్ట్ర అవకతవకలపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే డిమాండ్‌తో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ నివాసం ఎదుట భాజపా నేతలు సోమవారం ధర్నా చేశారు. దిల్లీలో ఆందోళనలను సమర్థించిన కాంగ్రెస్ అగ్రనేత బలప్రయోగానికి నిరసనగా మంగళవారం రాష్ట్ర బంద్ పాటించాలని పిలుపునిచ్చింది. మొత్తానికి ఢిల్లీ, రాంచీ ఆందోళనలదు. ఇదంతా ఒక ఎత్తయితే సమస్యలను చర్చించాల్సిన పార్లమెంట్‌లో గందరగోళం సృష్టించి సభను నడవకుండా చేయడం ద్వారా విపక్షాలు ప్రజలను అవమానిస్తున్నాయి. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు.

## మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

### సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి అధికారులకు పిలుపు.

రైల్వే కోడూరు (ప్రజా సీమ )

రైల్వే కోడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం లో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది . కార్యక్రమానికి అధికారులు ప్రజలు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు గ్రామాలలో సమస్యల గురించి అధికారులకు ఆదేశిస్తూ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళలా సంసిద్ధం గా ఉంటానని ఆయన తెలియజేశారు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలు ఇటువంటి ఇబ్బందులు కలపకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో లో ఇంచార్జ్ ఎంపీడీవో హరితమ్మ , జడ్పీటీసీ పాలెంకోట రత్నమ్మ, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ అన్వర్ భాష, ఎంపీటీసీ నూక మహేష్ రెడ్డి వివిధ శాఖల మండల స్థాయి అధికారులు మరియు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## కాలువలు,వాగులపై వెలుస్తున్న రియల్ ఎస్టేట్ వెంచర్లు

### - బీవైఎస్ అధ్యక్షుడు పునీత్ కుమార్ ఆందోళన

మదనపల్లె (ప్రజా సీమ) :

నియోజకవర్గంలోని వేంపల్లె గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూములైన వాగు,కాలువలను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వెంచర్లు చేస్తుండటంపై బహుజన యువసేన అధ్యక్షులు పునీత్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు మంగళవారం మండల తహశీల్దార్‌కు ఆయన అధికారికంగా ఒక వినతిపత్రం అందజేశారు.వేంపల్లె గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 740,738,736 ప్రైవేటు భూముల పక్కనే ఉన్న సర్వే నెంబర్ 735 (వాగు) మరియు సర్వే నెం737 (కాలువ) ప్రభుత్వ భూములను ఆక్రమించి ప్లాట్లుగా విక్రయిస్తున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.వాగులను పూడ్చివేయడం వల్ల భవిష్యత్తులో వర్షపు నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి,చుట్టుపక్కల రైతుల భూములు మరియు నివాసాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.?వెంటనే రెవెన్యూ,సర్వే అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన జరిపించి,ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని మరియు అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని పునీత్ కుమార్ డిమాండ్ చేశారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి






### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సహకరిస్తాం: కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

కడప/నెల్లూరు, ఆగస్టు 11(ప్రజా సీమ):

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కేంద్రంలోని హరిత హోటల్‌లో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) ఆధ్వర్యంలో నిర్వహించిన జాప్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి జాప్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, తెలంగాణ ఆంధ్ర రాష్ట్రానికి చెందిన రాష్ట్రస్థాయి నాయకులు ఇతర ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించడంతో పాటు ప్రభుత్వ పథకాలు, ప్రజా సమస్యలను ప్రజల ముందుకు తీసుకురావడంలో బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తమకు అందుబాటులో ఉన్న సౌకర్యాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వార్తా రచనలో వాస్తవాలను నిర్ధారించుకోవడం, వ్యక్తిగత అభిప్రాయాలకు తావులేకుండా సమతుల్యంగా వార్తలను అందించడం ముఖ్యమని అన్నారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రజలకు సరైన సమాచారాన్ని అందిస్తూ జర్నలిస్టులు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదిగా నిలుస్తున్నారని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను సంఘాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తన వంతు సహకారం అందిస్తానని కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు.జాప్ ఫౌండర్ ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం జర్నలిస్టులు సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం సంబంధిత ప్రభుత్వ శాఖలతో చర్చించడంతో పాటు అవసరమైన సందర్భాల్లో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.జర్నలిస్టుల వృత్తిపరమైన గౌరవం, భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.జాప్ రాష్ట్ర అధ్యక్షులు రవితేజ మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి జాప్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. జిల్లాల వారీగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లేందుకు సంఘం పనిచేస్తోందని తెలిపారు.జర్నలిస్టుల సమస్యలు ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా ఉన్నప్పటికీ వాటి పరిష్కారానికి రాష్ట్ర స్థాయిలో సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు వారి సంక్షేమానికి అవసరమైన చర్యల కోసం ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని తెలిపారు.జాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వి. సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులతో జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. జర్నలిస్టులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, వృత్తిపరమైన సమస్యలు, గుర్తింపు తదితర అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు జాప్ తరపున నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోని జర్నలిస్టులతో సమన్వయం చేసుకుంటూ వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి రాష్ట్ర స్థాయిలో కృషి చేయడం సమావేశం ప్రధాన ఉద్దేశాల్లో ఒకటని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రభుత్వంతో చర్చించి సానుకూల నిర్ణయాలు వచ్చేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలువురు ప్రతినిధులు సమావేశంలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జర్నలిస్టులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధానం తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి జాప్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జాప్ ఫౌండర్ ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు రవితేజ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వి. సూర్యనారాయణరెడ్డి, ఎన్ యు జె (ఐ) సెక్రెటరీ జనరల్ రవి మీనాక్షి సుందరం, ఎన్ యు జె (ఐ) జాతీయ ఉపాధ్యక్షులు ఉక్కల్‌కర్ రాజేందర్‌నాథ్, టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు రమణరావు, ప్రధాన కార్యదర్శి గౌరీ, జాప్ ప్రతినిధులు భాను, విజయవాడ సత్యనారాయణ, విజయనగరం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.కడప జిల్లా నుంచి జాప్ జిల్లా అధ్యక్షులు మాదాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు భరత్ భూషణ్‌రెడ్డి, గంగన్నపల్లి మురళి, జాప్ బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు తదితరులు సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులతో సమావేశం కొనసాగింది..

# అట్టహాసంగా తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు ప్రారంభం





### - హాజరైన ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణ శర్మ,ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లె (ప్రజా సీమ) :

మాతాశిశు సంరక్షణలో భాగంగా గర్భిణీలు,బాలింతలు,నవజాత శిశువులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడానికి దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం ఆధునికరించిన తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహన సేవలను అందుబాటులోకి తెచ్చింది.మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె జిల్లా ఆస్పత్రి ప్రాంగణంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణ శర్మ,మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహన సేవలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన సౌకర్యాలు,ఆరు ఎయిర్ బ్యాగ్స్,అత్యవసర సమయంలో మహిళలకు సహాయం అందేలా ఎమర్జెన్సీ బటన్,అగ్ని ప్రమాదం జరిగినపుడు రక్షణ చర్యలు,జిపిఎస్ లొకేషన్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షణ వంటి సదుపాయాలను ఏర్పాటు చేశారు.ఈ వాహనం పూర్తిగా ఏసి సౌకర్యం ఉంటుంది.వైద్య,ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశలో భాగంగా ఈ తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగి డిశ్చార్జ్ అయినప్పుడు బాలింత,నవజాత శిశువును,వారి సహాయకులను వారి ఊరికి ఉచితంగా తీసుకుని వెళ్ళతాయన్నారు.ఈ సేవలు పొందడానికి టోల్ ఫ్రీ నెంబర్ 102కు కాల్ చేసిపూర్తిగా ఉచితంగా పొందవచ్చునన్నారు.మదపపల్లె జిల్లాకు 12 వాహనాలు రావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డిఎమ్హెచ్ఓ డాక్టర్ లక్ష్మీనరసయ్య,జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మనసుర్ అహమ్మద్,ఆర్ఎమ్ఓ డాక్టర్ రాధిక,డిసిహెచ్ఎస్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, డిపిఎమ్ఓ డాక్టర్ రమేష్ బాబు,డిఈఐసి వైద్యులు డాక్టర్ స్వాతి ఇంద్రమణి దుభే,104జిల్లా నోడల్ అధికారి డాక్టర్ శ్రీధర్,ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ లోక వర్ధన్,డిప్యూటీ హెచ్ఈఓ మహమ్మద్ రఫీ,102 వాహనాల జిల్లా కోఆర్డినేటర్ ఈ.నాగభూషణం,ప్రవీణ్ కుమార్,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నర్సింగరాజపురంలో ఇంటింటికీ ప్రచారం



పెనగలూరు (ప్రజాసీమా )

ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు , రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పెనగలూరు మండలం నర్సింగరాజపురం పంచాయతీలో “రెండేళ్ల అభివృద్ధి--నమ్మకం--సంక్షేమం” కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెనగలూరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణరెడ్డి స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను ప్రజలకు వివరించడంతో పాటు, రెండేళ్ల అభివృద్ధి--నమ్మకం--సంక్షేమం” కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే టీడీపీ నాయకులు, కార్యకర్తల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కత్తి సుబ్బరాయుడు, కత్తి వెంకటేష్,మాలెయ్ సుబ్బయ్య, కత్తి మురళి, మరియు టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెగా డిఎస్సిపై విషం చిమ్మడం సిగ్గుచేటు

## - టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి

వేంపల్లె ప్రజాసీమ:




మెగా డిఎస్సిపై వైసిపి నాయకుల తప్పుడు ఆరోపణలు, అసత్య ప్రచారాలు, ప్రభుత్వంపై విషం చిమ్మడం సిగ్గుచేటని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఎంతో ప్రతిభతో కష్టపడి చదివి మెగా డిఎస్సిలో ఉద్యోగాలు సాధించిన వేలాది మంది ఉపాధ్యాయ అభ్యర్థుల గౌరవాన్ని దెబ్బతీసే రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. డిఎస్సి నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకుంటే.. వాటికి తగిన ఆధారాలు ప్రజల ముందు ఉంచాలని కోరారు. లేని పక్షంలో నిరాధార ఆరోపణలపై ప్రజలకు, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంపై బురద చల్లే రాజకీయాల లబ్ధి పొందాలనే ఆలోచన నుంచి వైసిపి నాయకులు చేస్తున్న ర్యాలీలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.

# సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సాయం

## - మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు రూ. 20 వేలు అందజేత

వేంపల్లె ప్రజాసీమ:

ఇటీవల స్థానిక ఇమామ్ నగర్ ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం ఆ కుటుంబానికి రూ. 20 వేలు నగదును అందించారు. గత రెండు రోజుల క్రితం చక్రపాణిరెడ్డి ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి వస్తువులు, వంట సామాగ్రి, నిత్యావసర సరుకులు అన్ని కా బూడిదైంది. దీంతో ఆ కుటుంబానికి తినడానికి తిండి కూడా లేని పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ఆ కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యాన్ని క్పంచారు. అలాగే ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. వైసిపి నేతలు కసిరెడ్డి ఆది, పుల్లయ్యతోట నాగేష్, బ్రహ్మానంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కారు–ఆటో ఢీ ఐదుగురికి తీవ్ర గాయాలు, ముగ్గురి పరిస్థితి విషమం

రాజంపేట (ప్రజా సీమ):

రాజంపేట మండలం వెంకటరాజంపేట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాజంపేట వైపు వస్తున్న కారు, ఎదురుగా పుల్లంపేట వైపు వెళ్తున్న ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి బాధితులను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం గాయపడిన ఐదుగురిలో ముగ్గురి పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ?విషయం తెలుసుకున్న రాజంపేట రూరల్ పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.








# పిల్లల అభ్యసన, అభివృద్ధికి అంగన్వాడీ కార్యకర్త కీలకం

## - సిడిపిఓ వి.సునిత

వేంపల్లె ప్రజాసీమ:

నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020, నిపుణ భారత్ 2021 లక్ష్యాలను అనుసరించి పిల్లల అభ్యసన, అభివృద్ధిని మెరుగు పరిచేందుకు అంగన్వాడీ కార్యకర్త కీలక పాత్ర వహించాలని ఐసిడిఎస్ వేంపల్లె ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునిత అన్నారు. జ్ఞానజ్యోతి 120 డేస్ సర్టిఫికేట్ కోర్సులో భాగంగా శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ సమన్వయ సహాకారంతో మంగళవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు 6 రోజుల ట్రైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లల అభ్యసన భవిష్యత్ కు పునాది మొదటి 8 ఏళ్ల లోపు అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల దశలోనే ఏర్పడుతుందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు వెంకట్రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్, రిసోర్స్ పర్సన్స్ శ్రీనివాసులు, మునిరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు డా.స్వర్ణలత, సుభద్ర, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం ఆగస్టు 12

:వేంపల్లె నుంచి ప్రత్యేక కథనం:

గ్రంధాల యాలను ఆధునిక దేవాలయాలుగా చెబుతారు అలాంటి గ్రంథాలయాలకు గ్రంథపాలకుడు పూజారి పాత్ర పోషిస్తాడు. పాఠకుడికి అవసరమైన పుస్తకం అందించడంలో కీలకంగా వ్యవహరిస్తాడు. వందల పుస్తకాల్లో పాఠకుడికి అవసరమైన పుస్తకం ఎక్కడ ఉందో ఆ గ్రంథపాలకుల ఒకరికే తెలుస్తుంది. తన లైబ్రరీకి వచ్చే పాఠకులకు ఎటువంటి సౌకర్యాలు క్పంచాలో పూర్తిస్థాయి అవగాహన ఉండే వ్యక్తి అక్కడ లైబ్రరీయన్ మాత్రమే. అలాంటి గ్రంథ పాలకుల జాతీయ దినోత్సవం ఈరోజు లైబ్రరీయన్ దినోత్సవ ప్రత్యేకత ఏంటో ఈ కథనంలో చూద్దాం. గ్రంధాలయ శాస్త్రపిత ఎస్ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా గ్రంథపాలకుల దినోత్సవం నిర్వహిస్తున్నారు. గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధి, గ్రంథాలయ నిర్వహణ, ప్రజాల ఆభివృద్ధి, ప్రాధాన్యత కోసం అనేక పుస్తకాలని రంగనాథన్ రచించారు. పుస్తకపఠనం ద్వారానే పూర్తి విజ్ఞానం సాధ్యమవుతుందని నమ్మిన గొప్ప వ్యక్తి రంగనాథం. సమాజ అభివృద్ధికి ప్రజల విజ్ఞానానికి లైబ్రరీలు ఎంతో ద్రోహం చేశాయని ఎస్ఆర్ రంగనాథన్ తెపారు.తమిళనాడు లో జన్మించిన రంగనాథన్ గ్రంధాలయ శాస్త్ర అభివృద్ధికి ఎస్ఆర్ రంగనాథన్ చేసిన కృషికి భారత ప్రభుత్వం 1957 లోనే పద్మశ్రీ బిరుదుతో సత్కరించింది. 1965లో గ్రంధాలయ జాతీయ పరిశోధన ఆచార్యునిగా నియమించి గౌరవించింది. అంతకంటే ముందు బ్రిటిష్ పాలనలోని రంగనాథన్ కు "రావు సాహెబ్ " బిరుదుతో 1935లో సత్కరించింది. వీటితో పాటు రంగనాథన్ గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధి చేసిన కృషికి గుర్తింపుగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక ప్రశంసలు, అవార్డులు అందుకున్నారు. 1892,ఆగస్టు 12న తమిళనాడులోని తంజావూర్ జిల్లా సియాలో రంగనాథన్ జన్మించారు. ఇవాళ ఆయన 134వ జయంతి సందర్భంగా దేశవ్యాప్త గ్రంథాలయ పాలకుల దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ""వివిధ అంశాలపై గ్రంథ పాలకులు దృష్టి."""
జ్ఞానాన్ని పెంపొందించడంలో పుస్తకాల పాత్ర ఎంతో ముఖ్యమైనది. అలాంటి పుస్తకాలను సంరక్షించి భవిష్యత్ తరాలకు అందించడంలో లైబ్రరియన్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. వేలనాటి చరిత్రను ప్రదిల పరిచేది గ్రంథాలయాలు, అలాంటి లైబ్రరీల నిర్వహణ ఎలా ఉండా, పాఠకులను గ్రంథపఠనానికి ఎలా అలవాటు చేయా వంటి అనేక విషయాల పైన పూర్తి స్థాయిలో అవగాహన పెంపొందించుకునే వాడే మంచి లైబ్రరీయన్ అవుతాడు. ఈ మధ్యకాలంలో పుస్తకాలు చదివే వారి సంఖ్య పెరుగుతుందని అనేక పరిశోధనలు తెపాయి. పాటకులను ఆకర్షించడానికి ఎటువంటి చర్యలు చేపట్టా. శాస్త్ర సాంకేతిక విధానాలను ఆచరించి పాఠకులకు కావ్సాన సమాచారం, పుస్తకాలను త్వరగా ఎలా అందజేయా అనే అంశాలపైన గ్రంథపాలకులు దృష్టి సారిస్తున్నారు.

**"చిన్ననాటి నుండి విద్యార్థులకు పుస్తక పఠనం."**

ప్రస్తుతం ఉద్యోగాల కోసమే చదివేవారు ఎక్కువగా కనిపిస్తున్నారు. అనేక అంశాల పైన అవగాహన, విజ్ఞానం పెంపొందించుకునేందుకు చదివే వారి సంఖ్య తక్కువగా ఉంది. పుస్తకాలు చదివే వారి సంఖ్య పెరిగితే సమాజం మరింత అభివృద్ధి వైపు పయనిస్తుంది. చిన్ననాటి నుంచి విద్యార్థులకు పుస్తకపఠనం అలవర్చుకోవడం ద్వారానే పాఠకుల సంఖ్య పెరుగుతుంది. "గుర్రంపై మినీ లైబ్రరీ ఊరూరా తిరుగుతూ విద్యార్థులలో ఆసక్తిని పెంచుతూ."లైబ్రరీలో పనిచేసే లైబ్రరీయను చాలా ప్రశాంతంగా ఉంటారు. కనిపించని పుస్తకాలను వారే వెతికి మాకు ఇస్తారు. చాలా ఓపిగ్గా సమాధానం చెప్తారు. "ప్రస్తుతం సమాజంలో ప్రతి ఒక్కరూ మొబైల్ ఉపయోగిస్తున్నారు. జీవితం పుస్తకాలను చదవడం మానేశారు మొబైల్ లో చదవడం వల్ల గుర్తుండదు. అదే పుస్తకంలో చదివితే గుర్తుండిపోతుంది.

**"గ్రంథాలయ దినోత్సవ ముఖ్య ఉద్దేశం."**

సమాజంలో విద్యాభివృద్ధి యొక్క ప్రాధా న్యతను తెయజేయడం."గ్రంథాలయాల అభివృద్ధి నిర్వహణకు పాటుపడుతున్న గ్రంథ పాలకులు లైబ్రేరియన్స్ సేవలను గౌరవించడం. "యువతలో విద్యార్థుల్లో విజ్ఞాన పిపాసను లైబ్రరీలను సద్వినియోగం చేసుకునేలా ప్రేరేపించడం." గ్రంథాలయ పంచశీల సూత్రాలు తమిళనాడుకు చెందిన ప్రొఫెసర్ రంగనాథన్ లైబ్రరీ సైన్స్ లో 1931లో ఆయన గ్రంథాలయ పంచ సూత్రాలు వెలువరించారు.

1) పుస్తకం ఉన్నది అవసరం నిమిత్తం..
2) ప్రతి పాఠకునికి పుస్తకముంటుంది..



3) ప్రతి పుస్తకానికి పాఠకుడుంటాడు..
4) పాఠకుడి సమయం ఆదా చేయా..
5) గ్రంథాలయము పెరిగే వ్యవస్థ..

ఈ సరళమైన విషయాలే కానీ గ్రంథాలయం అనేవి ఏమిటో అది దేనికి ఉందో లైబ్రరీ ఉద్యోగులకు దిశా నిర్దేశం చేయగగే సూత్రావి.

డా.పి.మాధవరావు
(లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు)
కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కడప.

# గ్రామీణులకు 125 రోజుల ఉపాధి హామీ





## 'వికసిత్ భారత్-జీ రాంజీ జీ' చట్టంపై ప్రజాప్రతినిధులకు అవగాహన

## గొల్లప్రోలులో 'పంచ సమ్మేళన్' శిక్షణ కార్యక్రమం

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలుగ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భద్రత క్పంచడంతో పాటు వారి జీవనోపాధిని శాశ్వతంగా మెరుగు పరచడమే లక్ష్యంగా రూపొందించిన 'వికసిత్ భారత్--జీ రాంజీ జీ' చట్టంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గొల్లప్రోలు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం 10 గంటలకు 'పంచ సమ్మేళన్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, ప్రత్యేకాధికారులకు ఈ చట్టంలోని ముఖ్యాంశాలపై ఎంపీడీవో ఎన్. సెలాట్ రాజు పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ చట్టం ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో 125 రోజుల వేతన ఉపాధిని చట్టబద్ధమైన హామీగా క్పంచడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత జీవనోపాధి అవకాశాలను పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమని వివరించారు.

**ప్రధాన లక్ష్యాలు ఇవే..**

ప్రతి గ్రామీణ కుటుంబానికి ఉపాధి భద్రత గ్రామీణుల జీవనోపాధి మెరుగుదల శాశ్వత ఆస్తుల నిర్మాణం ప్రకృతి వనరుల సంరక్షణ సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించడంపారదర్శకమైన పాలనకు ప్రాధాన్యంకార్యక్రమంలో డీవై ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మండల విద్యాశాఖా ధికారులు వి. శ్రీనివాస్, బీవీఎస్ ప్రసాద్, ఏపీవో బెజవాడ సత్యనారాయణ, వ్యవసాయ అధికారి కేవీవీ సత్యనారాయణ, జేఈ రాంజీ, వైస్ ఎంపీపీ ఆది విష్ణు, తాటిపర్తి ఎంపీటీసీ నూకరాజు, ఏపీ మల్లవరం ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు, వి.బి.జి--రామ్--జీ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో సిద్ధవటం విద్యార్థి ప్రతిభ

## ఎగువపేట విద్యార్థికి ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్

సిద్ధవటం (ప్రజా సీమ)

మండలంలోని ఎగువపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దాసరి అఖిలేష్ ప్రతిష్ఠాత్మక నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికయ్యాడు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి ప్రతిభతో ఈ స్కాలర్షిప్ సాధించడంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.సునీత మాట్లాడుతూ పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్కు అఖిలేష్ ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమన్నారు. కష్టపడి చదివి ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.ఎన్ఎంఎంఎస్ పథకం కింద ఎంపికైన విద్యార్థికి ఏడాదికి రూ.12 వేల చొప్పున నాలుగేళ్ల పాటు స్కాలర్షిప్ అందజేస్తారని తెలిపారు. ఈ ఆర్థిక సహాయం ఉన్నత విద్య కొనసాగించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.అఖిలేష్ విజయాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులు రామమూర్తి, దత్తాత్రేయతో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది అతడిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థి సాధించిన విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.



# పాడనా తెలుగు పాట సంకలనానికి గొప్ప గౌరవం

## - మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరణ

## - తెలుగుకోకిల భూదేవిపై ప్రశంసల వెల్లువ

మదనపల్లె (ప్రజా సీమ) :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలను విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అట్టహాసంగా నిర్వహించింది.ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండలం,అంకిశెట్టిపల్లి గ్రామానికి చెందిన తెలుగుకోకిల భూదేవి తెలుగు భాషపై సేకరించి సంకలనం చేసిన పాడనా తెలుగుపాట పుస్తకాన్ని మండలి వెంకట కృష్ణారావు శత జయంతి రోజున ఆయనకు అంకితమిచ్చారు.అదేవిధంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆ పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ తన మధురమైన గానంతో వేలాది మంది అభిమానులను సంపాదించుకున్న తెలుగు కోకిల భూదేవి కలం నుండి జాలువారిన తెలుగుపాట సంకలనం ఎంతో అద్భుతంగా ఉందని ప్రశంసించారు.తెలుగు భాష గొప్పతనాన్ని ఇందులో ఆమె చక్కగా వివరించారని కొనియాడారు.అనంతరం గాయని భూదేవి మాట్లాడుతూ తెలుగుభాష అంటే తనకు ఎంతో మక్కువ అని,తాను రచించిన తెలుగు పాట సంకలనాన్ని మండలి వెంకటకృష్ణారావుకి అంకితమివ్వడం అపూర్వ ఘట్టమన్నారు.అదేవిధంగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ఈ సంకలనం ఆవిష్కరించడం తన జీవితంలో మరచిపోలేని గడియలన్నారు.తనను అన్నివిధాల ప్రోత్సహిస్తున్న అభిమానులు,మిత్రులుశ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.అంతేకాకుండా తన గానంతో తెలుగు భాష ఖ్యాతిని మరింత పెంచడమే లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.అనంతరం భూదేవిని శాలువాతో ఘనంగా సన్మానించి,జ్ఞాపికతో సత్కరించారు.



ప్రజాసీమ

# కడుపునకు అన్నం తింటున్నావా... గడ్డి తింటున్నావా...?

**కట్టలు తెంచుకున్న ఎపి ఫుడ్ కమీషనర్ విజయ్ ప్రతాప్ ధర్మాగ్రహం**

**తెలంగాణా తెలుగు యాసలో ఏకిపారేసారు**

**ఒక పీడిఎస్. చౌక ధరల దుకాణం నిర్వాహకునికి చార్జి మెమో**

**ఇద్దరు అంగన్వాడీ కార్యకర్తల తొలగింపునకు సిఫారసు**

**పీడీ-కమీషనర్ వరకూ అందరి మీదా కేసులు బుక్ చేస్తాం**

**ఎపి ఫుడ్ కమీషనర్ విజయ్ ప్రతాప్ రెడ్డి బహిరంగ హెచ్చరిక.**

కాకినాడ జిల్లా ( ప్రజా సీమ )

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి తన నిబద్ధతతో కూడిన విధి నిర్వహణా విద్యుక్త ధర్మ ధర్మాగ్రహం మరో మారు కట్టలు తెంచుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధరల దుకాణాల నిర్వాహకులు, అంగన్వాడీ కేంద్రాల కార్తలు, ప్రభుత్వ విధాన నిర్ణయాల అమల్లోని కొన్ని లోపాలనూ, అవినీతిని పరుల కొమ్ము కాసే రాజకీయ నాయకుల వ్యవహారం శైని అచ్చ తెలుగు తెలంగాణా యాసలో ఏక కాలంలో ఏకి పారేసారు. అదే సమయంలో పౌరుల కుటుంబ పోషణకు పూర్తిగా సహకరించని, ప్రభుత్వం వల్ల ఏర్పడిన సమస్యలకు స్వల్ప పరిష్కారాలైనా చూపాలని అన్యాపదేశంగా ప్రభుత్వానికి పరోక్షంగా చెప్పకనే చెప్పారు. కాకినాడ జిల్లాలోని రెండు రోజుల పర్యటనలోని మొదటి రోజు సోమవారం నాటి ఆయన ఆకస్మిక తనిఖీల్లో తప్పుడు విధానాలకు పాల్పడు తున్నట్టు ఆయన వెలుగులోకి తెచ్చిన కొందరు ప్రభుత్వ ఉద్యోగులు, కోటా డీలర్ల గుండెల్లో పెద్ద అలజడిని సృష్టించాయి. లబ్ధిదార ప్రజల్లో కొంత ఊరటను కగించాయి. ఆ వివరాలు ఇవీ.కాకినాడ జిల్లా తుని పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాలు, చౌక ధరల దుకాణాలను, గురుకుల వసతి గృహాల్లో కొన్నింటిని, అంబేద్కర్ గురుకులం, మహాత్మా జ్యోతిరావు గురుకులాలను ఆయన సోమవారం తనిఖీ చేసారు. లబ్ధిదారులకు న్యాయంగా అంద్సాన. ప్రభుత్వ సేవల్లోని మోసాలను ఆయన స్వయంగా పరిశీంచారు. సిబ్బంది నిర్లక్ష్యపు విధులు నిర్వహణ, గైర్హాజరు, సేవా లోపాలను ఆయన జీర్ణించుకోలేక పోయారు. మరీ ఇంత మోసమా...? దగా...,? అవినీతా అంటూ ఆశ్చర్య పోయారు. సిబ్బంది విధుల నిర్వహణ, చేస్తున్న పనులు, చెబుతున్న సమాధానాలకు అస్సలు పొంతన లేకపోవడంతో ఆయన ధర్మాగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రశ్నల వర్షం కురిపించింది. కొందరి సిబ్బందికి తగిన శాస్తి జరిగింది. ఓ ప్రభుత్వ చౌక ధరల దుకాణంలో పంపిణీ చేస్తున్న బియ్యంలో పెద్ద పెద్ద మట్టి పెళ్లలు ఉండటాన్ని చూసిన ఆయన ఆయన డీలరుపై దుమ్మెత్తి పోశారు. ఏమి సొయ్యం మీకు నాకర్థం కావడంలే. ఏమి పొయ్యే కాలం మీకు. తూకం వేసి ఇచ్చేది కూడా చేతకాదా మీకు...మట్టి పెళ్లలు ఉన్నాయయ్యా బియ్యంలో... కడుపునకు అన్నం తింటాండరా...,? లేక గడ్డి తింటాండారా మీరు ? స్టేజీల్లో (మూడు దశల్లో) అలాగే వస్తున్నాయని డీలర్ చెబుతుండగానే... ఏం స్టేజీలు...స్టేజీల్లో అలా పంపిస్తాండారా.. ఎవరైనా నమ్మశక్యం ఉందా... ఎవరైనా తూకం ఏసి ఇమ్మంటేనేమో పక్కన కూచోమంటావట. చార్జి మెమో ఇవ్వండి ఇతనకి.. సమాధానం చెబుతారు అంటూ తన సిబ్బందిని ఆదేశించారు. డీలర్ ఏదో చెబుతుండగా ...ఏసా కుత్తలా... నీదంతా అడ్డ కుత్తల యవ్వారం... అంటూ విజయ్ ప్రతాప్ రెడ్డి అక్కడ నుంచి నిష్క్రమించారు.అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడారు. ఈ తునిలో అంగన్వాడీ కేంద్రాలు చాలా దారుణంగా ఉన్నాయి. ఇద్దరు అంగన్వాడీ కార్యకర్తలను తొలగించమని సిఫారసు చేసాం. పిల్లలు లేరు. హాజరు పుస్తకంలో హాజరు పూర్తిగా ఉంది. స్టాక్ రిజిష్టర్లను నిర్వహించడం లేదు. అందుకే ఆ ఇద్దరిపై తొలగింపు ఉత్తర్వులు ఇచ్చాం. వారు అలా తొలగించ కుండా ఏవైనా వత్తిళ్ళకు లొంగితే గనుక సుమోటాగా తీసుకుని వారిపై క్రిమినల్ కేసు బుక్ చేస్తాం. అవో... ఇవో ...రాజకీయ వత్తిడులు ఉంటాయి తెసిందే కదా. ఆ పరిస్థితులల్లో చార్యులు గనుక తీసుకోకపోతే పీడీ దగ్గర నుంచి కమీషనర్ వరకూ అందరి మీదా సుమోటోగా కేసులు బుక్ చేస్తాం. అలా చేస్తే... వారు ప్రతీ నెలా విజయవాడ కోర్టుకు తిరగ్సా వస్తుంది. ఫుడ్ కమిషన్ అనేది పాక్షిక న్యాయ వ్యవస్థ. దీని విధుల్లో తనిఖీలు చేయడం, సిబ్బందిని తొలగించడం, కేసులు పెట్టడం, చార్జి మెమోలు ఇవ్వడం వంటివన్నీ ఉంటాయి. రేషన్ షాపులు పర్వాలేదు. ఎంఎన్ఎస్ పాయింట్లలో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ప్రభుత్వం హమాలీలకు మూడు దశల్లో కూ డబ్బులు ఇస్తుంది. అయితే వారు నేరుగా డీలర్లకు పంపించేస్తున్నారు. దాంతో 50 కేజీల బియ్యానికి 46 లేదా 47 కేజీల బియ్యం వస్తున్నాయి. డీలర్లు ఏం చేస్తారు పాపం. ఆ లోటును భర్తీ చేయడానికి బియ్యాన్ని డబ్బాల్లో తూకం వేస్తున్నారు. పై నుంచి కిందకు సక్రమంగా ఉంటేనే ఏదైనా వ్యవస్థ సక్రమంగా ఉంటుంది. డీలర్లకు ప్రభుత్వం చాలా ఏళ్ళగా రూపాయి చొప్పున ఇస్తోంది. అవి చాలడం లేదు. ఈ విషయంలో ప్రభుత్వ కూడా కొన్ని తప్పులు చేస్తోంది అంటూ పలు లోపాలను ఆయన బహిర్గతం చేశారు.





# విద్యార్థుల కోత.. ప్రభుత్వ పాఠశాలల మూసివేత

**- ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి**

వేంపల్లె ప్రజాసీమ:



రాష్ట్రంలోని 5,86,440 మంది విద్యార్థుల కోత వల్ల 972 ప్రభుత్వ పాఠశాలలు మూతబడ్డాయని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి పాలనలో ప్రభుత్వ బడులు వెల వెల బోతున్నట్లు తెలిపారు. అలాగే ప్రైవేట్ బడులు కళ కళ లాడుతున్నాయని మండిపడ్డారు. కేంద్ర విద్యాశాఖ ఇచ్చిన నివేదిక ప్రకారం ఏడాదికి రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల సంఖ్య, అందులో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గిపోతూ ఉందని, ఆ క్రమంలోనే ప్రైవేట్ పాఠశాలల సంఖ్యలో, వాటిలో చేరుతున్న విద్యార్థుల సంఖ్య క్రమేణ పెరుగుతోందని వెల్లడించారు. 2023-24 విద్యా సంవత్సరంలో 45,991 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు ఉండగా 2025-26 విద్యా సంవత్సరానికి ఆ సంఖ్య 45019 అయిందని తెలిపారు. అదే సమయంలో ప్రైవేట్ పాఠశాలలు 478 వరకు పెరిగినట్లు వివరించారు. పులివెందుల నియోజకవర్గం వేంపల్లె మండలంలో 45 ప్రాథమిక పాఠశాలలు ఉండగా విద్యార్థులు లేక నాలుగు పాఠశాలలు మూతబడ్డాయని తెలిపారు. దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వ పాఠశాలల దుస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫ్ డబ్బా కొట్టుకోవడం మానుకొని విద్యారంగం అభివృద్ధికీ పటిష్టమైన, నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# మత్తు పదార్థాలకు యువత,విద్యార్థులు దూరంగా ఉండాలి

**- విద్యాసంస్థలు,రద్దీ ప్రాంతాలలో ప్రత్యేక నిఘా**

**- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ శివ నారాయణ్ శర్మ,ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వెల్లడి**

మదనపల్లె (ప్రజా సీమ) :

జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం జిల్లా ఇంఛార్జి కలెక్టర్ శివ్ నారాయణ శర్మ ఐఏఎస్,జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మంగళవారం అధికారులతో జిల్లాస్థాయి మాదక ద్రవ్యాల కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు.మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా తనిఖీలను ముమ్మరం చేసి,విద్యార్థుల హాస్టళ్లపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.విద్యాసంస్థల చుట్టూ 100 మీటర్ల పరిధిలో గుట్కా,సిగరెట్ల విక్రయాలను పూర్తిగా నిషేధించాలన్నారు.దీని అమలు బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని సూచించారు.ఈ ఏడాది ఇప్పటి వరకు 206 కేజీల గంజాయిని పట్టుకుని 26 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు.స్మగ్లర్లపై ఎన్డీపీఎస్ కేసులతోపాటు,అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగం చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈగల్ క్లబ్స్ ద్వారా కళాశాలలు,పాఠశాలల్లో ప్రతి నెలా క్రమం తప్పకుండా విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు.గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలపై ఏ చిన్న సమాచారం ఉన్నా,ప్రజలు వెంటనే 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి అధికారులకు తెలపాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.






# మిట్స్‌లో జెనరేటివ్ ఏఐ,అడ్వాన్స్‌డ్ పైథాన్‌పై హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్

**- హాజరైన సీనియర్ సాఫ్ట్‌వేర్ ట్రైనర్ జి.అంజనీ కుమార్**

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఇంటెలిజెంట్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ కోసం జెనరేటివ్ ఏఐ మరియు అడ్వాన్స్‌డ్ పైథాన్ అనే అంశంపై రెండు రోజుల హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్ మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నైకి చెందిన కెరీర్ స్కూల్ హెచ్ఆర్ సొల్యూషన్స్ సంస్థ సీనియర్ సాఫ్ట్‌వేర్ ట్రైనర్ జి.అంజనీ కుమార్ పాల్గొని విద్యార్థులకు జెనరేటివ్ ఏఐ,ప్రాంప్ట్ ఇంజనీరింగ్,అడ్వాన్స్‌డ్ పైథాన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జి.అంజనీ కుమార్ మాట్లాడుతూ జెనరేటివ్ ఏఐ అనేది మనిషి ఇచ్చే సూచనల ఆధారంగా టెక్స్ట్,కోడ్, చిత్రాలు మరియు ఇతర కంటెంట్‌ను రూపొందించగల ఆధునిక కృత్రిమ మేధస్సు సాంకేతికత అని తెలిపారు. సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, విద్య, పరిశోధన,డేటా విశ్లేషణ, కంటెంట్ తయారీ,ఆటోమేషన్ వంటి అనేక రంగాల్లో జెనరేటివ్ ఏఐ వినియోగం వేగంగా విస్తరిస్తోందన్నారు. అడ్వాన్స్‌డ్ పైథాన్ ప్రోగ్రామింగ్‌పై పట్టు సాధించడం ద్వారా జెనరేటివ్ ఏఐ ఆధారిత అప్లికేషన్లు,ఇంటెలిజెంట్ ఆటోమేషన్ సిస్టమ్స్,ఆధునిక సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను అభివృద్ధి చేయవచ్చన్నారు. ప్రాంప్ట్ ఇంజనీరింగ్‌పై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా కోడింగ్,సమస్య పరిష్కారం,కంటెంట్ రూపకల్పన,డేటా విశ్లేషణ,నివేదికల తయారీ,ఏఐ ఆధారిత అప్లికేషన్ల అభివృద్ధి వంటి పనులను మరింత వేగంగా మరియు సమర్థవంతంగా పూర్తి చేయవచ్చని తెలిపారు.విద్యార్థులు కేవలం సాంకేతిక పరిజ్ఞానం లేదా ప్రోగ్రామింగ్ సింటాక్స్ నేర్చుకోవడానికే పరిమితం కాకుండా కంప్యూటేషనల్ థింకింగ్,లాజికల్ థింకింగ్,సమస్య పరిష్కార సామర్థ్యం, ప్రాక్టికల్ కోడింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఒక సమస్యను గుర్తించడం,దానిని విశ్లేషించడం,సరైన అల్గారిథమ్‌ను రూపొందించడం, అనంతరం కోడింగ్ ద్వారా సమర్థవంతమైన పరిష్కారాన్ని అందించడం వంటి నైపుణ్యాలు ఇంజనీరింగ్ విద్యార్థులకు అత్యంత అవసరమని తెలిపారు. భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్,డేటా సైన్స్,ఇంటెలిజెంట్ ఆటోమేషన్,ఫుల్-స్టాక్ ఏఐ అప్లికేషన్ డెవలప్‌మెంట్ వంటి రంగాల్లో విస్తృతమైన ఉద్యోగ మరియు కెరీర్ అవకాశాలు ఉన్నాయని,విద్యార్థులు ప్రస్తుత సాంకేతిక మార్పులకు అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. వర్క్‌షాప్‌లో భాగంగా విద్యార్థులకు పైథాన్ ప్రోగ్రామింగ్‌పై






ప్రాక్టికల్,హ్యాండ్స్-ఆన్ సెషన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విభాగా ధిపతి డాక్టర్ యం.శ్రీదేవి,కో-ఆర్డినేటర్స్ డాక్టర్ ఆర్.సుధాకర్,డాక్టర్ జి.అరుణ్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరావతి ఛాంపియన్‌షిప్‌లో ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రతిభ

**- రాష్ట్ర స్థాయి పోటీలకు 24 మంది ఎంపిక**

వేంపల్లె ప్రజాసీమ:

అమరావతి ఛాంపియన్‌షిప్ -- 2026 జిల్లా స్థాయి యోగా పోటీల్లో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ ఆర్కే వ్యాలీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, వైఎస్సార్ కడప జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 10, 11 తేదీల్లో నిర్వహించిన పోటీల్లో భాగంగా మంగళవారం యోగా పోటీలు డా. వైఎస్సార్ స్పోర్ట్స్ స్కూల్, డీఎస్ఏ కడప వేదికల్లో జరిగాయి. ఇటీవల పులివెందుల నియోజకవర్గ స్థాయిలో జరిగిన అమరావతి యోగా ఛాంపియన్‌షిప్‌లో ట్రిపుల్ ఐటీ ఆర్‌కే వ్యాలీ తరపున 39 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 24 మంది ప్రథమ స్థానాలు సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. జిల్లా స్థాయిలోనూ ప్రతిభ కనబరిచిన 24 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల నిరంతర సాధన, క్రమశిక్షణ, యోగా పట్ల అంకితభావంతోనే ఈ విజయం సాధ్యమైందని ట్రిపుల్ ఐటీ ఆర్‌కే వ్యాలీ డైరెక్టర్ విజయ్ ప్రకాష్ తెలిపారు. విద్యార్థులకు శిక్షణ, మార్గదర్శకత్వం అందించిన యోగా ట్రైనర్లు అశోక్, శ్రీదేవి, భారతి కృషిని ఆయన అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ఏవో రవి కుమార్, డీన్ డి. రమేష్, ఎఫ్‌వో జి. రమేష్, డీఎస్‌డబ్ల్యూ వెంకటేష్ అభినందించారు.



# కూటమి నేతల జోక్యంతో నేతన్న సేవలో పథకం దుర్వినియోగం

**- అర్హులైన చేనేత కార్మికులకు తీవ్ర అన్యాయం**

**- వైకాపా చేనేత విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి మధు విమర్శలు**

మదనపల్లె (ప్రజా సీమ) :

రెండు రోజులు క్రితం ఏపీ ప్రభుత్వం అమలు చేసిన నేతన్న సేవ పథకంలో కూటమి నేతలు చేతివాటం ప్రదర్శించారని,ఇందులో అర్హులైన చేనేత కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని వైకాపా చేనేత విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి మధు విమర్శలు గుప్పించారు. మంగళవారం నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,పార్టీ నేతలతో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బొమ్మిశెట్టి మధు మాట్లాడుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 91 వేల మంది చేనేత కార్మికులను జియో ట్యాకింగ్ ద్వారా గుర్తించి వారికి నేతన్న నేస్తం పథకం కింద ఏడాదికి రూ.24 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశామన్నారు.అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 51 వేల మందికి నేతన్న సేవలో నిధులను జమ చేశామని చెబుతున్నారని,ఏ ప్రాతిపదికన అర్హులను ఎంపిక చేశారో అర్థం కావడం లేదన్నారు.అదేవిధంగా మదనపల్లె నియోజకవర్గంలో మొత్తం 8 వేల మంది అర్హులు ఉంటే కేవలం,కేవలం 2 మందికి లబ్ధిచేకూరిందన్నారు .అందులోనూ కూటమికి అనుకూలమైన వారికి రూ.25 వేలు నిధులు జమచేశారని విమర్శించారు.ఇంకా అర్హతలు ఉన్నవారికి మరో దఫా నేతన్న సేవలో నిధులు జమ చేస్తారని చెబుతున్నారని,అయితే అర్హులను ఎలా ఎంపిక చేస్తారో ముందుగానే తెలపాలని వెల్లడించారు.నేతన్న సేవలో పథకం మొత్తం బూటకమని కూటమి నాయకులు,అధికారులు కుమ్మక్కై అర్హులైన నేతన్నలకు తీవ్ర అన్యాయం చేశారని కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం పెద్దఎత్తున నిరసన తెలిపారని ఆయన గుర్తుచేశారు.ఇకపోతే సిల్క్ రాయితీలు,ఉచిత విద్యుత్ పథకం బడా



వ్యాపారులకు మాత్రమే వర్తిస్తున్నాయని,అర్హులైన వారికి చేనేత పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి నేతన్న సేవలో పథకాన్ని అర్హులందరికీ వర్తింపజేయాలని లేనియెడల రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,నిస్సార్ అహ్మద్,పార్టీ శ్రేణులతో కలసి చేనేత కార్మికుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

ప్రజా సీమ

# పిఠాపురం తల్లి--బిడ్డలకు 'ఎక్స్‌ప్రెస్' భరోసా!

**ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు వాహనాలు ప్రారంభం - ప్రసవానంతరం తల్లులు, శిశువులను సురక్షితంగా ఇళ్లకు చేర్చే సేవలు**

పిఠాపురం( ప్రజా సీమ )

ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లులు, నవజాత శిశువులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చాయి. పిఠాపురం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ చొరవతో ఆసుపత్రికి రెండు తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు సమకూరాయి. మంగళవారం ఆసుపత్రి ప్రాంగణంలో డీసీసీబీ చైర్మన్, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ తుమ్మల రామస్వామి బాబు , ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు శ్రీ ఓదూరి కిషోర్, కూటమి నాయకులతో కలిసి ఈ వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ ప్రసవం అనంతరం తల్లులు, నవజాత శిశువులను సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చేందుకు తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలో 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయనున్న నేపథ్యంలో ఈ సేవలకు మరింత ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి కుటుంబాలకు తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి రెండు తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను అందుబాటులోకి తీసుకురావడానికి చొరవ చూపిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి తుమ్మల





రామస్వామి బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో జోరుగా సాగుతున్న ఇంటింటికి తెలుగుదేశం

**- పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా**

మదనపల్లె (ప్రజా సీమ) :

ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం మదనపల్లి పట్టణంలో జోరు అందుకుంది. మంగళవారం 15 వార్డు పరిధిలోని కమ్మవీధి సర్కిల్ నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దఎత్తున బాణాసంచా పేల్చి పూల వర్షంతో ఘనస్వాగతం పలికారు. కమ్మ వీధి సర్కిల్ నుంచి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందించి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 90 శాతం హామీలను నెరవేర్చి రాష్ట్రంలో పెద్దఎత్తున సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని తెలిపారు. మదనపల్లి అభివృద్ధి కోసం వంద కోట్లు పైగా ఖర్చుచేసి రోడ్లు, డ్రైనేజీలు, తాగినీటి బోర్లు, వంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని ఆయన స్పష్టం చేశారు. చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పూర్తిచేసి మదనపల్లి ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారి, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు రాటకొండ భారతి, రామిశెట్టి నీలకంఠ, మోడెం సిద్దప్ప, రాటకొండ మధుబాబు, పట్టణ తెదేపా అధ్యక్షుడు అరుణ్ తేజ (చింటూ), శాలివాహన డైరెక్టర్ భావన, మాజీ కౌన్సిలర్ బాబ్జి, పెరవల్లి మధు, మాజీ కౌన్సిలర్ లక్ష్మీదేవి, బైగారి భారతి నాయుడు, ఒంటికొండ వెంకటేష్, యువ నాయకులు రానా, విజయమ్మ, జాఫరున్నీషా, నాదెళ్ల





శివ, మల్లికార్జున నాయుడు, ఖజా హుస్సేన్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ఇంటింటికి సంక్షేమం అభివృద్ధి

**మాధవరంలో ఘనంగా 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమం**

**టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి**

**స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు**

**సింగల్ విండో చైర్మన్ దశరథ రామానాయుడు**

**మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాష**

సిద్ధవటం (ప్రజా సీమ)

రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం మాధవరం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. స్థానిక సమస్యలను, ప్రజల విజ్ఞప్తులను అడిగి తెలుసుకుంటూ వారి అర్జీలను స్వీకరించారు. పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ విధానాలకు గ్రామీణ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని



నాయకులు తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజల సంతోషంగా ఉన్నారని కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన అభివృద్ధి సంక్షేమమే రానున్న రోజుల్లో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని వారు తెలిపారు ?ఈ కార్యక్రమంలో మండల ఐటీడీపీ అధ్యక్షులు పెగడ హరి ప్రసాద్, బాషా మరియు భారీ సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నపై కొడవలితో దాడి చేసిన నిందితుడికి 7 సంవత్సరాల జైలు శిక్ష

పుల్లంపేట(ప్రజా సీమ)

పెద్దల ఆస్తిగా ఉన్న మేకల పంపకం విషయంలో అన్నదమ్ముల మధ్య జరిగిన వివాదంలో అన్నపై మెలికల కొడవలితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడికి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000/- జరిమానా విధించింది. వివరాల్లోకి వెళితే, పుల్లంపేట మండలం పుల్లారెడ్డిపల్లి హరిజనవాడకు చెందిన దాసుతోటి నారాయణ, తండ్రి చిన్న వెంకటసుబ్బయ్య, వయస్సు (55) సంవత్సరాలు, తన సోదరుడు దాసుతోటి సుబ్రహ్మణ్యం, తండ్రి చిన్న వెంకటసుబ్బయ్య, వయస్సు (52) సంవత్సరాలుతో పెద్దల ఆస్తిగా ఉన్న మేకల పంపకం విషయంలో వివాదానికి దిగాడు. ఈ క్రమంలో సుబ్రహ్మణ్యం తన అన్న నారాయణపై మెలికల కొడవలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు 05.12.2019న అప్పటి పుల్లంపేట ఎస్ఐ ఎస్. వినోద్ కుమార్ పుల్లంపేట పోలీస్ స్టేషన్ క్రైమ్ నం.233/2019, ఖ/రా 324, 307 కింద కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసి, సమగ్రంగా దర్యాప్తు నిర్వహించి, అందుబాటులో ఉన్న ఆధారాలను సేకరించి చార్జిషీట్‌ను గౌరవ న్యాయస్థానంలో దాఖలు చేశారు. కేసు విచారణ సమయంలో కోడూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పర్యవేక్షణలో, పుల్లంపేట ఎస్ఐ వి. చిన్న రెడ్డప్ప సాక్షులను న్యాయస్థానంలో హాజరుపరిచి, కేసు బలమైన ఆధారాలతో ముందుకు సాగేలా చర్యలు చేపట్టారు. ప్రభుత్వ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలాజీ సమర్థవంతంగా వాదనలు వినిపించారు. పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన అసిస్టెంట్ సెషన్స్ జడ్జి నక్క లావణ్య నిందితుడు దాసుతోటి సుబ్రహ్మణ్యంపై నేరం రుజువైనట్లు నిర్ధారించి, 7 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000/- జరిమానా విధించారు.

**పోలీసుల సందేశం,,**

కుటుంబ, ఆస్తి లేదా వ్యక్తిగత వివాదాలను హింసాత్మకంగా పరిష్కరించుకోవడం చట్టపరంగా తీవ్రమైన నేరమని, ఆయుధాలతో దాడులు చేసి ప్రాణహాని




కలిగించే ప్రయత్నాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు వివాదాలను చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.

# శ్రీ నిత్య పూజ స్వామి కోన తలనీలాల వేలంపాట

## 9 లక్షలు పలికిన, వేలం పాట

## ఈవో, సురేష్ కుమార్ రెడ్డి

సిద్ధవటం ప్రజా సీమ

లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజేశ్వరుని ఏడాది తల నీలాల వేలంపాట పోటా పోటీగా రసవత్తరంగా సాగింది సిద్ధవటం మండలం వంతాటిపల్లి గ్రామం లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజేశ్వరుని విడి దినాల వేలం పాట మండల కేంద్రమైన సిద్ధవటం లోని, శ్రీదేవి భూదేవి, సమేత రంగనాథుని కోవెల ప్రాంగణంలో ఎండోమెంట్ అధికారులు మంగళవారం నిర్వహించారు వేలంపాట దక్కించుకోవడానికి 13 మంది, 1 లక్ష, చొప్పున డిపాజిట్ చ చెల్లించి వేలంపాటలో కొనసాగారు హెచ్చుదారుడుగా చాపాడు (మండలం) పల్లవోలు గ్రామానికి చెందిన జి రామకృష్ణ 9 లక్షలకు గాను ఏడాది పాటు విడి దినాల్లో తల నీలాల వేలం పాటను దక్కించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ ఈవో సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది పాటు విడి దినాల్లో నిత్య పూజేశ్వర కోనలో భక్తులు మొక్కుబడులుగా చెల్లించే తల లీలాల వేలంపాట అందరికంటే హెచ్చు దారుడుగా రామకృష్ణ అనే వ్యక్తి దక్కించుకున్నాడని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్, పాలకవర్గ సభ్యుడు, శివారెడ్డి, ఇన్స్పెక్టర్ జనార్ధన్, ఆలయ సిబ్బంది చంద్ర ఏఎస్ఐ సుబ్బరామచంద్ర, మాజీ సర్పంచ్ ఓబులయ్య, స్థానిక పోలీసులు వంతాటిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు





# గొల్లప్రోలు బాలుర ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు 'జ్ఞాన జ్యోతి' శిక్షణ ప్రారంభం

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు బాలుర ఉన్నత పాఠశాల నందు అంగన్‌వాడీ కార్యకర్తలకు "జ్ఞాన జ్యోతి సర్టిఫికెట్ కోర్సు" శిక్షణా కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. జాతీయ విద్యా విధానం (నెప్పి 2020) మార్గదర్శకాలకు అనుగుణంగా, చిన్నారుల సమగ్రాభివృద్ధికి పునాది వేయడమే లక్ష్యంగా ఈ శిక్షణను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గొల్లప్రోలు మండల అభివృద్ధి అధికారి సెలేట్ రాజు, మండల విద్యాశాఖాధికారులు ( ఎం ఈ ఓ -1) శ్రీనివాస్, ఎంఈఓ -2) శివప్రసాద్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు.

**ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యాలు:**

0 నుండి 6 సంవత్సరాల పిల్లల్లో అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానాన్ని పెంపొందించడం. ఆటపాటలతో కూడిన బోధన, ప్రాథమిక దశలోనే భాషపై పట్టు సాధించడం, ఆకర్షణీయమైన క్లాస్ రూమ్స్ మరియు ఆధునిక విద్యా విధానాలపై మెలకువలు నేర్పడం. ఈ అంశం ద్వారా 0 నుండి 3 సంవత్సరాల లోపు పిల్లల్లో అభివృద్ధి దశలను మెరుగుపరచడం. ఈ అంశం ద్వారా 3 నుండి 6 సంవత్సరాల పిల్లల్లో సమగ్రాభివృద్ధి సాధించడం. సమగ్ర శిక్ష, మహిళా శిశు సంక్షేమ శాఖ, 'ప్రథమ్' సంస్థల సంయుక్త సహాయ సహకారాలతో ఈ 120 రోజుల సర్టిఫికెట్ కోర్సును దశల వారీగా నిర్వహించనున్నారు. క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఈ శిక్షణను అందిస్తారు. ఈ ప్రారంభోత్సవంలో శిక్షకులుగా వ్యవహరించిన ఉపాధ్యాయులు బొందడ నాగబాబు, ధూళిపూడి శ్రీకాంతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మానసదేవి, దేవకుమారిలు పాల్గొని అంగన్‌వాడీ కార్యకర్తలకు అవసరమైన మెలకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.






# వాలీబాల్ క్రీడలో విశ్వం కళాశాల విద్యార్థి ప్రతిభ

- రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపిక
- హేమంత్ కుమార్‌ను అభినందించిన కళాశాల యాజమాన్యం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

విశ్వం ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్),మదనపల్లెకు చెందిన విద్యార్థి సి. హేమంత్ కుమార్,బి.టెక్ తృతీయ సంవత్సరం ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగంలో చదువుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలీబాల్ జట్టుకు ఎంపికై కళాశాలకు ఘనతను తీసుకువచ్చారు.రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టుకు హేమంత్ కుమార్ ఎంపిక కావడం పట్ల విశ్వం ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు.క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు,పట్టుదల,జట్టుగా పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.విద్యతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా కళాశాల యాజమాన్యం నిరంతరం ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ హేమంత్ కుమార్ రాష్ట్ర వాలీబాల్ జట్టుకు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని అన్నారు.కఠోర సాధన,పట్టుదల,క్రమశిక్షతో హేమంత్ ఈ స్థాయికి చేరుకోవడం అభినందనీయమని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కళాశాలలోని అన్ని అన్ని విభాగాల డీన్స్ మరియు అన్నివిభాగాల అధిపతులు,అధ్యాపకులు మరియు విద్యార్థులు,హేమంత్ కుమార్‌ను ఘనంగా అభినందించారు.రాష్ట్ర జట్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు,తల్లిదండ్రులకు మరియు జిల్లాకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.క్రీడా రంగంలో విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ,విద్యతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విశ్వం ఇంజినీరింగ్ కళాశాల ముందుకు సాగుతోంది.హేమంత్ కుమార్ సాధించిన ఈ విజయం కళాశాలలోని ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.విద్యతోపాటు క్రీడల్లోనూ ప్రతిభకు విశ్వం ఇంజినీరింగ్ కళాశాల ప్రోత్సాహం కొనసాగుతోంది.



# నేతన్న సేవ పథకంలో పెద్దఎత్తున అవినీతి,అక్రమాలు

- జిఓను అడ్డుపెట్టుకుని అర్హులైన నేతన్నలకు అన్యాయం
- అన్నమయ్య జిల్లాలో పథకం అమలుపై సమగ్ర విచారణ జరపాలి
- వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ డిమాండ్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

చేనేత కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న నేతన్నల సేవలో పథకం అన్నమయ్య జిల్లాలో పారదర్శకతకు దూరంగా సాగుతోందని,పథకం అమలులో అనేక అవకతవ కలు చోటుచేసు కుంటున్నాయనే ఆరోపణలు వస్తున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను క్షేత్ర స్థాయిలో ఎలా అమలు చేస్తున్నారో ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మదనపల్లెలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నిసార్ అహమద్ చేనేత సంఘాల నాయకులతో కలిసి మాట్లాడుతూ చేనేత కార్మికుల జీవితాలతో ప్రయోగాలు చేయడం,సంక్షేమ పథకాల పేరుతో అర్హులైన నేతన్నలను కార్యాలయాల చుట్టూ తిప్పడం సరికాదని మండిపడ్డారు. స్థానిక కూటమి నాయకులు ఒక్కొక్క లబ్ధిదారుని వద్ద రూ.5 వేల నుండి 10 వేల రూపాయలు వరకు వసూలు చేశారని,దీనివల్ల అసలైన లబ్ధిదారులకు తీరని అన్యాయం జరిగిందన్నారు.జిఓ 187 ద్వారా పథకం అమలుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ,వాటిని క్షేత్ర స్థాయిలో అమలు చేసే విధానంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని,దీనికి అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అలాగే వైఎస్సార్సీపీ చేనేత విభాగం నాయకులు శీలం రమేష్,బొమ్మిశెట్టి మధు,దండు రామాంజులు,పురం సహదేవలు మాట్లాడుతూ అర్హత ఉన్న నిజమైన నేతన్నల వివరాలను పారదర్శకంగా పరిశీలించ కుండా,రాజకీయ పలుకు బడి ఉన్నవారికి ప్రయోజనాలు కల్పించారని ఆరోపించారు.చేనేత రంగంపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, పెరుగుతున్న ముడి సరుకు ధరలు,మార్కెట్ సమస్యలు, మధ్యవర్తుల దోపిడీ,ఉపాధి కొరతతో నేతన్నలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని,కావున నేతన్న కుటుంబాన్ని ఆదు కోవాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్హులైన లబ్ధిదారులు గుర్తించి రెండో దఫాలో నేతన్న సేవలో పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరం కార్యదర్శి వి.ఎస్ రెడ్డి,ప్రచార విభాగం కార్యదర్శి సిపి రాఘవ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి మహేష్,ఈశ్వర్ నాయక్,బయ్యా రెడ్డి, శ్రీకా ంత్ రెడ్డి,చెన్నకృష్ణ, చరణ్,నరసిం హులు ,ఈశ్వర్ రెడ్డి,గంగులరెడ్డి,శ్రీనివాసులరెడ్డి,మనోహర్ ,ఆనంద్,సాయి ప్రతాప్,సుధాకర్, సాంబశివ,ఆసిఫ్ మరియు బాధితులు ఓబులమ్మ,మంగమ్మ,నాయుడు,చంద్ర,రాజ ారెడ్డి,దాము,వంశీ,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మేకల కోసం అన్నదమ్ముల మధ్య ఘర్షణ అన్నపై దాడి చేసిన తమ్ముడికి జైలు శిక్ష

**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్**

: పెద్దల ఆస్తిగా ఉన్న మేకల పంపకం విషయంలో అన్నదమ్ముల మధ్య జరిగిన వివాదం హత్యాయత్నానికి దారితీసింది. అన్నపై మెలికల కొడవలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన తమ్ముడికి గౌరవ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించింది. పూర్వాపరాలు పుల్లంపేట మండలం పుల్లారెడ్డిపల్లి హరిజనవాడకు చెందిన దాసుతోటి నారాయణ (55), తన సోదరుడు దాసుతోటి సుబ్రహ్మణ్యం (52)తో పెద్దల ఆస్తిగా ఉన్న మేకల పంపకం విషయంలో వివాదానికి దిగారు. ఈ క్రమంలో సుబ్రహ్మణ్యం తన అన్న నారాయణపై మెలికల కొడవలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు.ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు 2019 డిసెంబర్ 5న అప్పటి పుల్లంపేట ఎస్ఐ ఎస్. వినోద్ కుమార్ కేసు నమోదు చేశారు. పుల్లంపేట పోలీస్ స్టేషన్ క్రైం నంబర్ 233/2019, సెక్షన్లు 324, 307 ఐపీసీ కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. అనంతరం సమగ్ర దర్యాప్తు చేపట్టి సాక్ష్యాధారాలను సేకరించి చార్జిషీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేశారు.కేసు విచారణలో కోడూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పర్యవేక్షణలో పుల్లంపేట ఎస్ఐ వి. చిన్న రెడ్డప్ప సాక్షులను న్యాయస్థానంలో హాజరుపరిచి కేసు బలమైన ఆధారాలతో ముందుకు సాగేలా చర్యలు చేపట్టారు. ప్రభుత్వ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలాజీ సమర్థవంతంగా వాదనలు వినిపించారు.పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన గౌరవ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీమతి నక్క లావణ్య నిందితుడు దాసుతోటి సుబ్రహ్మణ్యంపై నేరం రుజువైనట్లు నిర్ధారించారు. దీంతో ఆయనకు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.వివాదాలను చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలికుటుంబ, ఆస్తి, వ్యక్తిగత వివాదాలను హింసాత్మకంగా పరిష్కరించుకోవడం తీవ్రమైన నేరమని పోలీసులు హెచ్చరించారు. ఆయుధాలతో దాడులు చేసి ప్రాణహాని కలిగించే ప్రయత్నాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలు వివాదాలను చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.




# వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వి. హరిప్రసాద్ రెడ్డి

**పీలేరు ప్రజాసీమ**

: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆ పార్టీ రాష్ట్ర ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వి. హరిప్రసాద్ రెడ్డి మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఇరువురు చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల నోటిఫికేషన్ విషయంలో ప్రభుత్వం స్పష్టత లేకుండా వ్యవహరిస్తూ నిరుద్యోగులను గందరగోళానికి గురిచేస్తోందని హరిప్రసాద్ రెడ్డి వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లారు.అదేవిధంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యాదీవెన బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీని అమలు చేయకపోవడంపై కూడా సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, నెరవేర్చని హామీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వైఎస్ జగన్ సూచించినట్లు తెలిపారు. పార్టీ విధానాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రచార వ్యూహాలు, భవిష్యత్ కార్యాచరణపై కూడా వైఎస్ జగన్ దిశానిర్దేశం చేసినట్లు హరిప్రసాద్ రెడ్డి వెల్లడించారు.



# ప్రతి జిల్లాకూ నవోదయ విద్యాలయం!

ˇంభించాలి

- కొత్త జిల్లాలతో సహా ఏపీలోని అన్ని జిల్లాల్లో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన ఎంపీలు ఉదయ్ శ్రీనివాస్, లింగమనేని రమేష్

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

పిఠాపురం : న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్‌లో పునర్వ్యవస్థీకరణతో ఏర్పడిన కొత్త జిల్లాలతో సహా ప్రతి జిల్లాలోనూ జవహర్ నవోదయ విద్యాలయాలు (జెఎన్ వి ) ఏర్పాటు చేయాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, రాజ్యసభ ఎంపీ లింగమనేని రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని న్యూఢిల్లీలో కలిసి వినతిపత్రం సమర్పించారు.

**2027--28 విద్యా సంవత్సరం నుంచే**

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన ఆవాస విద్య అందించడంలో నవోదయ విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎంపీలు కేంద్ర మంత్రికి వివరించారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో విద్యా సంస్థల అవసరం మరింత పెరిగిందని పేర్కొన్నారు. 2027--28 విద్యా సంవత్సరం నుంచే దశలవారీగా ప్రవేశాలు, విద్యాబోధన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**భూములు, వసతులకు రాష్ట్రం సిద్ధం**

జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన భూముల కేటాయింపు, మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, నవోదయ విద్యాలయ సమితి, రాష్ట్ర ఎంపీల సమన్వయంతో ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.



**వర్షాకాల సమావేశాల్లోనే రోడ్‌మ్యాప్**

ప్రస్తుత పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం--ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం--నవోదయ విద్యాలయ సమితి--రాష్ట్ర ఎంపీలతో ఉమ్మడి సమీక్షా సమావేశం నిర్వహించి, ప్రతి జిల్లాలో జేఎన్‌వీ ఏర్పాటుకు స్పష్టమైన రోడ్‌మ్యాప్ ఖరారు చేయాలని ఎంపీలు కోరారు. రాష్ట్రంలోని గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందించేందుకు ఈ ప్రతిపాదనను త్వరితగతిన ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు.

# నారాయణ విద్యా సంస్థల చైర్మన్ రూ.10 వేలు అందజేత

**వేంపల్లె ప్రజాసీమ:**


ఇటీవల స్థానిక ఇమామ్ నగర్ ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వస్వం కోల్పోయిన కుటుంబాని ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం ఆ కుటుంబానికి రూ.10 వేలు నగదును అందించారు. గత మూడు రోజుల క్రితం చక్రపాణిరెడ్డి ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి వస్తువులు, వంట సామాగ్రి, నిత్యావసర సరుకులు అన్ని కాలి బూడిదైంది. దీంతో ఆ కుటుంబానికి తినడానికి తిండి కూడా లేని పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న నారాయణ విద్యా సంస్థల చైర్మన్ కొట్టె నారాయణరెడ్డిఆ కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యాన్ని కల్పించారు. అలాగే ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.



# శ్రావణమాస మహోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

- భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు
- ఆలయ సహాయ కమిషనర్ విశ్వనాథ్, ఆలయ చైర్మన్ వెంకటస్వామి

**వేంపల్లె ప్రజాసీమ:**



గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 13 నుంచి సెప్టెంబర్ 11 వరకు శ్రావణమాస మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ సి. విశ్వనాథ్, ఆలయ పాలకమండలి చైర్మన్ కల్లూరు వెంకటస్వామి లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. స్వామివారి ఉచిత దర్శనంతోపాటు రూ.50తో ప్రత్యేక దర్శనం, రూ.100తో శీఘ్ర దర్శనం కల్పించనున్నారు. తీర్థప్రసాదాలు, క్యూలైన్లలో మంచినీటి సౌకర్యం, పాపాగ్ని నదిలో స్నాన ఘట్టాలు, మహిళలు వస్త్రాలు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు, చిన్నారులకు ఉచితంగా పాలు అందించే సదుపాయం కల్పించారు. లడ్డూ ప్రసాదం కౌంటర్లు, వైద్య శిబిరం, సూచిక బోర్డులు, చలువ పందిళ్లు, జర్మన్ షెడ్లు, విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజస్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దేవస్థానం తరఫున, భక్తుల సహకారంతో ఉచిత అన్నదానం ఏర్పాటు చేయనున్నారు. రాత్రివేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారి దర్శనానికి రావాలని, దేవస్థాన ఆవరణలోకి సెల్‌ఫోన్లను అనుమతించబోమని తెలిపారు. భక్తులు నిబంధనలు పాటించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు కే. రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# శ్రీ నిత్య పూజ స్వామి కోనలో తాత్కాలిక దుకాణం వేలం పాట

## ఈవో సురేష్ కుమార్ రెడ్డి

సిద్ధవటం ప్రజా సీమ

మండలంలోని లంకమల అభయారణ్యంలో వెలిసిన శ్రీ నిత్య పూజేశ్వర కోన లో ఏడాది పాటు తాత్కాలిక దుకాణం పెట్టుకునేందుకు మంగళవారం మండల కేంద్రమైన సిద్ధవటం లోని శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహించారు 6 మంది 25 వేలు చొప్పున డిపాజిట్ చెల్లించి వేలంపాటలో కొనసాగారు ఈ సందర్భంగా ఆలయ ఈవో సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది పాటు నిత్య పూజేశ్వరుని కోనలో దుకాణం పెట్టుకునేందుకు వేలంపాట నిర్వహించగా ఏడాది పాటు దుకాణం పెట్టుకునేందుకు హెచ్చు దారునిగా సిద్ధవటం గ్రామ నివాసి కూన విజయ భాస్కర్, 1,90,000, రూ, దక్కించుకున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్, పాలకవర్గ సభ్యుడు, శివారెడ్డి, ఇన్స్పెక్టర్, జనార్ధన్, ఏఎస్ఐ సుబ్బరామచంద్ర, ఓబులయ్య, ఎండోమెంట్ సిబ్బంది చంద్ర, వంతాటిపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ప్రజాసంక్షేమం,రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాధాన్యత

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ ప్రశంసలు

మదనపల్లె (ప్రజా సీమ) :

ప్రజాసంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్విరామ కృషి చేస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ పేర్కొన్నారు.పట్టణంలోని 20వ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం 16వ రోజుకు చేరుకుంది.ఇందులో భాగంగా మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారిలు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు.ప్రజలకు మేలు జరుగుతుంటే వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని డీఎస్సీ,నేతన్న సేవలో పథకాలపై అనవసరపు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.కూటమి పాలనలో ఏపీ,ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారథ్యంలో మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో 20 వార్డు అధ్యక్షుడు శ్రీనివాస ఆచారి,ఆర్గనైజేషన్ సెక్రటరీ సంగం రమేష్,ఉపాధ్యక్షుడు రెడ్డి విజయ్,జనరల్ సెక్రటరీ కార్తిక్,బూత్ ఇంచార్జ్ పవన్,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# చిట్వేల్ మండలంలో 3.5 కిలోల గంజాయి స్వాధీనం

## ఇద్దరు అరెస్ట్.. మరొకరి కోసం పోలీసుల గాలింపు

చిట్వేల్ (ప్రజాసీమ ):

యువత భవిష్యత్తును రక్షించడం, కుటుంబాలను మాదకద్రవ్యాల దుష్ప్రభావాల నుంచి కాపాడటం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం లక్ష్యంగా తిరుపతి జిల్లా పోలీసులు మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు.జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో, రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో రేణిగుంట సబ్-డివిజన్ పరిధిలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వలు, విక్రయాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో చిట్వేల్ మండల పరిధిలోని చెర్లోపల్లి బ్రిడ్జి సమీపంలో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను కోడూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, చిట్వేల్ ఎస్ఐ ఎస్. వినోద్ కుమార్, పోలీసు సిబ్బంది అరెస్ట్ చేశారు.నిందితుల వద్ద నుంచి 3.5 కిలోల గంజాయి, రూ.1,000 నగదు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన నిందితులుమోపూరి నవీన్ కుమార్, తండ్రి రామయ్య, వయసు 27 సంవత్సరాలు, వెంకటరాజుపల్లి, చిట్వేల్ మండలం. ప్రస్తుతం ఎన్టీఆర్ నగర్, కోడూరులో నివాసం.వాకా రామ్మోహన్ రెడ్డి, తండ్రి లక్ష్మిరెడ్డి, వయసు 25 సంవత్సరాలు, మామిడిపాలెం, ఒంగోలు టౌన్.పరారీలో ఉన్న నిందితుడు గుండు, తండ్రి భీమేష్, పెద్దబయలు, అల్లూరి సీతారామరాజు జిల్లా.ప్రాథమిక విచారణలో నిందితులు గంజాయిని సేకరించి పరిసర గ్రామాలు, ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. గంజాయి సరఫరా వ్యవస్థకు సంబంధించిన మరిన్ని వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారం వెనుక ఉన్న వ్యక్తులు, సరఫరా మార్గాలు, సంబంధిత నెట్వర్క్ను పూర్తిగా గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. పరారీలో ఉన్న నిందితుడిని అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.ఈ సందర్భంగా జిల్లా పోలీసులు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు వ్యక్తుల ఆరోగ్యానికే కాకుండా కుటుంబాల ప్రశాంతత, యువత భవిష్యత్తు, సమాజ భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యసనం కారణంగా అనేక కుటుంబాలు ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ సమస్యను అరికట్టడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల స్నేహితులు, అలవాట్లు, రోజువారీ కార్యకలాపాలపై శ్రద్ధ వహించాలని, ఉపాధ్యాయులు, సమాజ పెద్దలు యువతలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని సూచించారు. యువత విద్య, ఉపాధి, లక్ష్యాలు, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు.మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పోలీసులు తెలిపారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు."మాదకద్రవ్యాలకు నో చెప్పండి -- ఆరోగ్యకరమైన కుటుంబాన్ని, సురక్షితమైన సమాజాన్ని నిర్మిద్దాం. యువతను కాపాడటం అంటే భవిష్యత్తును కాపాడటమే." అని ఈ సందర్భంగా తెలియ జేశారు



# కూటమి పాలనలో ఇంటింటికి సంక్షేమం అభివృద్ధి

## చైర్మన్ జవహర్ భాష

## మాధవరంలో ఘనంగా 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమం

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి

## స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు

## సింగల్ విండో చైర్మన్ దశరథ రామానాయుడు మాజీ మార్కెట్ యార్డ్

సిద్ధవటం (ప్రజా సీమ)

రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం మాధవరం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.స్థానిక సమస్యలను, ప్రజల విజ్ఞప్తులను అడిగి తెలుసుకుంటూ వారి అర్జీలను స్వీకరించారు. పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ విధానాలకు గ్రామీణ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని నాయకులు తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజల సంతోషంగా ఉన్నారని కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన అభివృద్ధి సంక్షేమమే రానున్న రోజుల్లో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని వారు తెలిపారు ?ఈ కార్యక్రమంలో మండల ఐటీడీపీ అధ్యక్షులు పెగడ హరి ప్రసాద్,బాషా మరియు భారీ సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.







# ప్రియాంక మరణానికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

## మత్తు పదార్థాలు, మద్యపాన నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )





పిఠాపురం: ప్రియాంక అకాల మరణానికి నిరసనగా జన విజ్ఞాన వేదిక (జేవీవీ) ఆధ్వర్యంలో మంగళవారం పిఠాపురంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాలేజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తులు చేతబట్టి కోటగుమ్మం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రియాంక మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్. సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి ఘటన చోటుచేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. తల్లిదండ్రుల కళ్లముందే పిల్లలు మృతిచెందితే వారి వేదన వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. గొప్ప భవిష్యత్తు ఉన్న విద్యార్థి ఈ విధంగా మృత్యువాత పడటం బాధాకరమన్నారు.మద్యం, మత్తు ప్రభావంతో యువత మధ్య ఘర్షణలు చోటుచేసుకుని అనేక అనర్థాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. యువతను మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంచేందుకు ప్రభుత్వం, అధికారులు, ప్రజాసంఘాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో జేవీవీ పిఠాపురం గౌరవ అధ్యక్షుడు కె. అప్పారావు, అధ్యక్షుడు టి. సూరిబాబు, మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ కన్వీనర్ వి. సూర్యనారాయణ, వై. నానిబాబు, ప్రజాసంఘాల నాయకులు కరణం విశ్వనాథం, జి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఉప్పాడ ప్రమాద బాధిత కుటుంబానికి పవన్ కళ్యాణ్ ఆర్థిక సాయం

పిఠాపురం (ప్రజా సీమ )





కొన్ని రోజుల క్రితం ఉప్పాడ గ్రామానికి చెందిన మత్స్యకారులు ఆటోలో ప్రయాణిస్తుండగా సామర్లకోట సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్పందించిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇప్పటికే ఇద్దరు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయంగా చెక్కులు అందజేశారు.ఈ క్రమంలో ప్రమాదంలో మృతి చెందిన గిరికిన సింహాద్రి కుటుంబానికి కూడా ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ తరఫున ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. పవన్ కళ్యాణ్ ప్రతినిధులుగా డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, పాడా పీడి శివరాం, జనసేన పార్టీ మండల ఇంచార్జ్ రావు అక్షయ్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు జ్యోతుల శ్రీనివాస్, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, మండల వైస్ ఇంచార్జ్ దుర్గాప్రసాద్, ఉప్పాడ గ్రామ ఇంచార్జ్ గంట విజయ్ కుమార్ తదితరులు బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ, కష్టకాలంలో వారికి ఆర్థిక సహాయం అందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమల, మాజీ సర్పంచ్ నక్క మణికంఠ, గ్రామ ఇంచార్జిలు పల్లెటి బాపన్న దొర, రామిశెట్టి రాంబాబు, పీర్ల శివాజీ, వార్డు, బూత్ ఇంచార్జులు, జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma